# వైవిధ్యం - సార్వభౌమత్వం - సుస్థిరత - శాంతియుత సహజీవనం

# కిసాన్ స్వరాజ్ సమ్మేళన్ 2026

**రైతులు మరియు రైతాంగ శ్రేయోభిలాషుల సంగమం**

**దక్షిణ ప్రాంతం - ఫిబ్రవరి 27, 28 & మార్చి 1, 2026 (శుక్ర-శని-ఆది)**

**నిర్వాహకులు: అలయన్స్ ఫర్ సస్టైనబుల్ & హోలిస్టిక్ అగ్రికల్చర్ (ASHA-కిసాన్ స్వరాజ్)**

**కర్ణాటక స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ (KSOU), మైసూరు సహకారంతో**

**వేదిక: KSOU, హున్సూర్ రోడ్, మైసూర్**

**రిజిస్ట్రేషన్ కొరకు ఆహ్వానం!**

**అలయన్స్ ఫర్ సస్టైనబుల్ & హోలిస్టిక్ అగ్రికల్చర్ (ASHA-కిసాన్ స్వరాజ్ నెట్‌వర్క్), కర్ణాటక స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ (KSOU) సహకారంతో, మైసూర్‌లో 2026 ఫిబ్రవరి 27, 28 మరియు మార్చి 1 తేదీలలో (శుక్రవారం, శనివారం & ఆదివారం) దక్షిణ భారతదేశం కోసం "6వ కిసాన్ స్వరాజ్ సమ్మేళన్"ను నిర్వహిస్తున్నట్లు ప్రకటిస్తోంది**. కర్ణాటక, కేరళ, తమిళనాడు, గోవా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు పాండిచ్చేరి నుండి పాల్గొనేవారు ఈ సమ్మేళన్‌కు రిజిస్టర్ చేసుకోవాలని కోరుతున్నాము. తూర్పు భారతదేశానికి చెందిన వారు రాంచీ, జార్ఖండ్‌లో జరగబోయే మరొక కిసాన్ స్వరాజ్ సమ్మేళన్ ప్రకటన కోసం వేచి ఉండాలని కోరుతున్నాము. సమ్మేళన్ వేదిక: KSOU (కర్ణాటక స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ) కాన్వకేషన్ బిల్డింగ్, ముక్త గంగోత్రి, హున్సూర్ రోడ్, మైసూర్ 570006.

ASHA-కిసాన్ స్వరాజ్ అనేది సుస్థిర వ్యవసాయ జీవనోపాధిని ప్రోత్సహించడానికి మరియు రైతుల హక్కులను పరిరక్షించడానికి ఏర్పడిన అఖిల భారత అనధికారిక పౌర-వాలంటీర్ల వేదిక. ASHA కిసాన్ స్వరాజ్ గురించి మరింత సమాచారం www.kisanswaraj.in లో లభిస్తుంది.

## కిసాన్ స్వరాజ్ సమ్మేళన్ గురించి

మన ముందున్న అత్యంత సంక్లిష్టమైన సవాళ్ళను అర్థం చేసుకోవడానికి, మనం వేర్వేరు రంగాలలో స్వతంత్రంగా పనిచేస్తున్నప్పటికీ మన ఆలోచన మరియు కార్యాచరణలో ఏకత్వం (synergy) ఉండేలా మన బంధాలను పునరుద్ధరించుకోవడానికి ASHA క్రమం తప్పకుండా కిసాన్ స్వరాజ్ సమ్మేళనాలను నిర్వహిస్తోంది. భారతదేశంలో వ్యవసాయ జీవనోపాధిని సుస్థిరమైన మరియు సమానమైన పద్ధతిలో మెరుగుపరచడానికి కొత్త వ్యక్తులను, ఆలోచనలను, విశ్లేషణలను, శక్తిని మరియు ప్రణాళికలను ఒకచోట చేర్చే సంఘమాలు ఇవి. గతంలో, ఇటువంటి సమ్మేళనాలు భోపాల్ (2013), హైదరాబాద్ (2016), అహ్మదాబాద్ (2018) మరియు మైసూర్ (2022)లో నిర్వహించబడ్డాయి. OFAI (ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) యొక్క ప్రతి రెండేళ్లకోసారి జరిగే సేంద్రియ వ్యవసాయ సదస్సులకు అనుగుణంగా, ఆశా సంస్థ OFAIతో కలిసి చండీగఢ్‌లో (2015లో) ఒక సేంద్రియ రైతుల సదస్సును నిర్వహించింది.

కిసాన్ స్వరాజ్ సమ్మేళనాలు (KSS) ప్రధానంగా భారతదేశపు ఆగ్రోఎకాలజీ (ప్రకృతి వ్యవసాయ) కమ్యూనిటీ సభ్యులను మరియు రైతుల హక్కుల కోసం పనిచేసే వారిని ఒకచోట చేర్చడానికి ఉద్దేశించినవి. ఇందులో మార్గదర్శక అభ్యాసకులు,

పౌర సమాజ ప్రతినిధులు, కార్యకర్తలు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, సామాజిక పారిశ్రామికవేత్తలు, రచయితలు, పాత్రికేయులు మరియు కళాకారులు తదితరులు ఉంటారు. ఈ ఉద్యమం వినియోగదారుల ఎంపికలు అలాగే సురక్షితమైన, తగినంత, వైవిధ్యకరమైన మరియు పౌష్టిక ఆహారం పొందే వినియోగదారుల హక్కు గురించి కూడా ఆందోళన చెందుతుంది; ఈ రంగానికి చెందిన వారు కూడా ఇందులో పాల్గొంటారు. **ఆర్థిక శ్రేయస్సు, సామాజిక న్యాయం మరియు పర్యావరణ సుస్థిరతపై శ్రద్ధ వహిస్తూ, రైతుల/వ్యవసాయ వర్గాల స్వయంప్రతిపత్తి మరియు సార్వభౌమత్వాన్ని నిర్మించడంపై దృష్టి సారించిన పౌర ఉద్యమం యొక్క విలువలు, దృక్పథాలు, అనుభవాలు మరియు జ్ఞానాన్ని మా సమ్మేళనాలు ప్రతిబింబిస్తాయి.** ఈ సమ్మేళనాలు ఈ కమ్యూనిటీలోని ప్రజలను తిరిగి కలుపుతాయి, తాజా సమస్యల చుట్టూ చర్చలు జరుపుతాయి, క్షేత్రస్థాయి పరిష్కారాలను పంచుకుంటాయి మరియు విధానపరమైన జోక్యాల కోసం ప్రణాళికలు వేస్తాయి. ఒకే జాతీయ సమ్మేళనానికి బదులుగా, 2026లో మూడు ప్రాంతీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్నాము, మరియు ఈ గమనిక దక్షిణ భారత కిసాన్ స్వరాజ్ సమ్మేళనం గురించినది.

## మైసూరు సమ్మేళనం లో ముఖ్య కార్యక్రమాలు

- **ప్రముఖ వ్యక్తులు, క్షేత్ర స్థాయి నిపుణులతో ప్లీనరీలు (ప్రధాన సమావేశాలు) మరియు సమాంతర సెషన్లు (parallel sessions)**
- **విత్తన వైవిధ్యోత్సవం (సీడ్ డైవర్సిటీ ఫెస్టివల్)**
- **ప్రతి రోజు ఆర్గానిక్ భోజనాలు, వివిధ రాష్ట్రాల నుండి ఆర్గానిక్ ఆహార స్టాల్స్**
- **వివిధ అంశాల పై ప్రదర్శనలు మరియు ఆచరణాత్మక డెమోలు**
- **ప్రత్యేక ప్రసంగాలతో ఓపెన్ ప్లీనరీ**
- **సాంస్కృతిక కార్యక్రమాలు**
- **విభిన్న అంశాలపై సమాంతర సెషన్లలో చిన్న బృందాలలో లోతైన చర్చలు**
- **అనుభవాలు పంచుకోవడం, పరస్పరం నేర్చుకోవడం, నెట్‌వర్కింగ్, మార్కెటింగ్ అవకాశాలు**

## 2026 సమ్మేళనంలో ప్రత్యేక చర్చకు అంశాలు

**KSS 2026 భారతదేశంలోని నాలుగు ముఖ్యమైన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది:**

- **విత్తన సార్వభౌమత్వం (Seed Sovereignty):** డ్రాఫ్ట్ విత్తనాల బిల్లు 2025, మొక్కల రకాల పరిరక్షణ మరియు రైతుల హక్కుల చట్టం 2001కి((PPV&FR) ప్రతిపాదిత సవరణలు మరియు ఆహారం మరియు వ్యవసాయం కోసం

మొక్కల జన్యు వనరులపై అంతర్జాతీయ ఒప్పందానికి (ఐటిపిజిఆర్ఎఫ్ఎ లేదా 'ప్లాంట్ ట్రీటీ' అని కూడా పిలువబడేది) ప్రతిపాదిత సవరణల రూపంలో జరుగుతున్న తాజా పరిణామాలు మన రైతుల/దేశం యొక్క విత్తన సార్వభౌమత్వాన్ని, తద్వారా మన ఆహార సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి;

- **HT పంటలు/కలుపు యాజమాన్యం:** భారతదేశ విత్తన మార్కెట్లోకి ఇప్పుడు 3 **నాన్-జిఎం హెర్బిసైడ్ టాలరెంట్ (non-GM HT) పంటలు** ప్రవేశపెట్టబడ్డాయి. ఇవి మరియు జీనోమ్ ఎడిటెడ్ వరి రకాలు - రాజీపడిన రెగ్యులేటరీ వ్యవస్థలు, చిత్తశుద్ధి లేని శాస్త్రం మరియు అప్రజాస్వామిక విధాన రూపకల్పనపై ఆధారపడి ఉన్నాయి26. ఇవి **సేంద్రీయ/ప్రకృతి వ్యవసాయం యొక్క సమగ్రతను, ప్రమాణాలను మరియు ఆచరణలను దెబ్బతీస్తాయి**
- **వ్యవసాయంలో శ్రమశక్తి:** వ్యవసాయ రంగంలో మానవ మరియు పశువుల శ్రమశక్తి సంక్లిష్టమైన మార్పులకు లోనవుతోంది మరియు **వ్యవసాయ కార్మికులు, రైతులు, పర్యావరణం మరియు పశువులన్నింటికీ ప్రయోజనం** చేకూర్చే పరిష్కారం కోసం ఆచరణాత్మక మరియు విధానపరమైన పరిష్కారాలను అమలు చేయాల్సిన అవసరం ఉంది; **MGNREGA రద్దు చేయబడి, దాని స్థానంలో VBGRAMG ప్రవేశపెట్టబడిన తర్వాత ఈ చర్చ కొత్త కోణాలను సంతరించుకుంది;**
- **మనుషులు-జంతువుల సంఘర్షణ:** రైతుల ప్రాణాలు, పంటలు మరియు పశువులపై వన్యమృగాల దాడులు పెరుగుతున్నాయి, దీనివల్ల నష్టాలు మరియు ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. వీటికి విధానపరమైన మరియు ఆచరణాత్మక స్థాయిలో నివారణ చర్యలు మరియు ఇతర పరిష్కారాలు కూడా అవసరం.

**గత కిసాన్ స్వరాజ్ సమ్మేళనాల విశేషాలు**

అహ్మదాబాద్‌లోని గుజరాత్ విద్యాపీఠ్‌లో జరిగిన 2018 సమ్మేళన్ షెడ్యూల్ మరియు ఫోటోలు ఇక్కడ చూడవచ్చు
https://tinyurl.com/KSS2018Schedule & https://photos.app.goo.gl/wP1WHJjU364msarK8

మైసూర్‌లోని KSOUలో జరిగిన 2022 సమ్మేళన్ షెడ్యూల్ మరియు ఫోటోలు ఇక్కడ చూడవచ్చు: https://tinyurl.com/KSS2022Schedule and https://photos.app.goo.gl/oKr3SfwgyuFFiwKH9

## పాల్గొనేవారి రిజిస్ట్రేషన్

ముందస్తు రిజిస్ట్రేషన్ మరియు ఫీజు చెల్లించిన తర్వాత మాత్రమే ప్రవేశం అనుమతించబడుతుంది. **మేము ఆత్మనిర్భర ఉద్యమాన్ని నిర్మించాలనుకుంటున్నాం కాబట్టి, రిసోర్స్ పర్సన్‌లతో సహా పాల్గొనే వారందరూ మరియు నిర్వాహకులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి.** 'ఫస్ట్-కమ్-ఫస్ట్-రిజిస్టర్డ్' ప్రాతిపదికన రిజిస్ట్రేషన్ ఉంటుంది. **ఆశా కిసాన్ స్వరాజ్ కార్యక్రమాలలో సంప్రదాయం ప్రకారం, మేము ఈ కార్యక్రమాన్ని సాధ్యమైనంత వరకు స్వయం సమృద్ధిగా నిర్వహించాలనుకుంటున్నాము. అలా చేసేటప్పుడు, కోరే రుసుము కారణంగా ఎవరూ పాల్గొనడం అసాధ్యం కాకుండా ఉండేలా మేము జాగ్రత్త తీసుకుంటాము.** రిజిస్ట్రేషన్ ఫీజులో ఇవి ఉంటాయి: కన్వెన్షన్ కిట్, చాలా ప్రాథమికమైన షేర్డ్ వసతి, సమ్మేళన్‌లో అన్ని పూటలా సేంద్రీయ భోజనం, అన్ని ప్లీనరీలకు ప్రవేశం, సమాంతర సెషన్లలో పాల్గొనడం, సీడ్ డైవర్సిటీ ఫెస్టివల్, ఎగ్జిబిషన్ మరియు వర్క్‌షాప్‌ల సందర్శనలు మాత్రమే. సమ్మేళన్ వేదికకు రావడానికి మరియు వెళ్ళడానికి అయ్యే ప్రయాణ ఖర్చులు ఇందులో ఉండవు. **మైసూర్‌లో సొంతంగా వసతి ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు అలా చేసుకోవచ్చు, కానీ చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజులో మార్పు ఉండదు మరియు అలా**

**పాల్గొనేవారికి ASHA ఎటువంటి రోజువారీ రవాణా సౌకర్యం కల్పించదు. మీరు నమోదు చేసుకున్న తర్వాత పాల్గొనకపోతే రిజిస్ట్రేషన్ రుసుము తిరిగి చెల్లించబడదు.**

**<u>రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలు</u>**

| | పాల్గొనేవారి కేటగిరీ | ఫీజు (రూ.) |
|---|---|---|
| 1 | జీతాలు పొందే మరియు ప్రొఫెషనల్ అర్బనైట్స్ (పట్టణ వాసులు), పరిశోధకులు, విద్యావేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు | 3500 |
| 2 | వ్యవసాయం కాకుండా ఇతర ఆదాయం ఉన్న రైతులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల (CSO) ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు | 2500 |
| 3 | వ్యవసాయం తప్ప వేరే జీవనోపాధి లేని రైతులు, విద్యార్థులు | 1500 |
| 4 | మహిళా రైతులు | 800 |
| 5 | ఫీజు భరించలేని నిజమైన సేంద్రియ/ప్రకృతి రైతులు | వారు పండించిన 8 కేజీల ఏదైనా తినదగిన ధాన్యం లేదా 5 కేజీల పప్పుధాన్యాలు |

**రిజిస్ట్రేషన్ మరియు చెల్లింపుల లింక్: https://sammelan.kisanswaraj.in/south-india**

<u>రిజిస్ట్రేషన్ చేసుకునేవారు పూర్తి మరియు కచ్చితమైన సమాచారాన్ని అందించినప్పుడు మాత్రమే నిర్వాహకులు ఎటువంటి ఇబ్బంది లేని వసతి మరియు ఇతర ఏర్పాట్లు చేయగలరని గమనించగలరు.</u>

**<u>రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 15 ఫిబ్రవరి 2026</u>.**

**సమ్మేళన్ కోసం ప్రణాళిక చేయబడిన సంఖ్య చివరి తేదీకి ముందే నిండిపోతే, రిజిస్ట్రేషన్లను ముగించే హక్కు నిర్వాహకులకు ఉందని దయచేసి గమనించండి. పూర్తిగా నింపిన రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను సమర్పించడంతో పాటు, నిర్దేశించిన రిజిస్ట్రేషన్ రుసుమును చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ పూర్తయినట్లుగా పరిగణించబడుతుంది.**

**<u>వసతి సౌకర్య సమయ పరిమితి</u>: నిర్వాహకులు 2026 ఫిబ్రవరి 26వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 2026 మార్చి 1వ తేదీ మధ్యాహ్నం 4:00 గంటల వరకు మైసూర్లో 3 రోజుల బస మరియు భోజన సౌకర్యాలను చూసుకుంటారు (సమ్మేళనం 2026 ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 9:30 గంటల నుండి 3 రోజుల పాటు జరుగుతుంది). ఏదైనా ప్రత్యేక అభ్యర్థన ఉండే సంధర్భం మినహా, పాల్గొనే వారందరూ 2026 మార్చి 1వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోపు వసతిని ఖాళీ చేయవలసి ఉంటుంది.** <u>రైలు ప్రయాణ సమయ పరిమితులను దృష్టిలో ఉంచుకుని, ఈ నిర్దిష్ట సమయానికి ముందు మరియు తర్వాత వసతి సౌకర్యాన్ని పొడిగించాలనే అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోవచ్చు. అటువంటి సందర్భంలో, రైతులు వేరే చోటుకు మారవలసి రావచ్చు లేదా అదనపు రుసుము చెల్లించడానికి సిద్ధంగా ఉండవలసి రావచ్చు. నిర్వాహకులు రైతులపై అదనపు ఆర్థిక భారం పడకుండా తమ వంతు కృషి చేస్తారు, కానీ దానికి హామీ</u>

ఇవ్వలేరు. క్యాంపస్‌లలో ఆంక్షల కారణంగా, మహిళలు మరియు పురుషులు విడివిడిగా ఉండాల్సి రావచ్చు. కాబట్టి, కుటుంబాలు కూడా తమ బ్యాగులను తదనుగుణంగా సర్దుకోవాలని సూచించబడింది.

**నిర్వాహకులు 2026 ఫిబ్రవరి 22 లోపు పాల్గొనడానికి సంబంధించిన ఇతర లాజిస్టిక్ వివరాలతో కూడిన 'నిర్ధారణ లేఖ' (letter of confirmation) పంపుతారు అయితే రిజిస్టర్ చేసుకున్న వారు నిర్ధారణ లేఖ కోసం వేచి చూడకుండా తమ టిక్కెట్లను బుక్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది.**

## సమ్మేళన సమయంలో ఎగ్జిబిషన్ (ప్రదర్శన)

సేంద్రియ రైతులు, రైతు బృందాలు, రిజిస్టర్డ్ స్వచ్ఛంధ సంస్థలు, ప్రైవేట్ వ్యవస్థాపకులు మరియు (పాక్షిక) ప్రభుత్వ విభాగాలు తమ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి, సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన వారి కార్యకలాపాలు మరియు ప్రాజెక్ట్‌లను ప్రదర్శించడానికి, పనిముట్లు, చిన్న ప్రాసెసింగ్ యూనిట్లు, పుస్తకాలు, సాహిత్యం మరియు ఇతర IEC మెటీరియల్‌లను ప్రదర్శించడానికి మరియు సుస్థిర వ్యవసాయానికి సంబంధించిన సందేశాలను ఇవ్వడానికి కొన్ని ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయబడతాయి. నిజమైన సేంద్రియ రైతులు, చిన్న FPOలు మరియు ప్రభుత్వ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు/సంస్థలు ఉత్పత్తి చేసి విక్రయించేవి మినహా, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలు (AGRI INPUTS) ప్రదర్శించడానికి మరియు విక్రయించడానికి అనుమతించబడవు

**వివిధ రకాల నిర్వాహకులకు, ప్రతి ఒక్క స్టాల్‌కు రిజిస్ట్రేషన్ ఫీజులు**

| | క్యాటగిరి | ఎక్జిబిషన్ రిజిస్ట్రేషన్ రుసుము(రూ .) |
|---|---|---|
| 1 | ప్రైవేట్ వ్యవస్థాపకులు (Entrepreneurs), సెమీ గవర్నమెంట్ మరియు ప్రభుత్వ విభాగాలు | 15000 |
| 2 | 12A సర్టిఫికేట్ కలిగిన స్వచ్ఛంధ సంస్థలు (Non-profit organizations) | 10000 |
| 3 | రైతు బృందాలు: FPO, రైతు సహకార సంఘం, SHG, మైక్రో క్రెడిట్ గ్రూప్ | 6000 |
| 4 | కిసాన్ హాట్: గ్రామాల్లో నివసిస్తూ, వ్యవసాయం తప్ప వేరే ఆదాయం లేని వ్యక్తిగత సేంద్రియ రైతులు తమ సొంత వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి | 2000 |

**Note**: ఆసక్తిగల దరఖాస్తుదారులు https://sammelan.kisanswaraj.in/stall-application/new వద్ద అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ ద్వారా అవసరమైన అన్ని సమాచారాన్ని అందించడం ద్వారా స్టాల్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. పత్రాలు, దావాలు, ధరల నిర్ధారణ మరియు ప్రదర్శనలో/అమ్మకానికి ఉన్న ఉత్పత్తి యొక్క

ప్రామాణికతను తగిన విధంగా ధృవీకరించిన తర్వాత, ఒక సాంకేతిక కమిటీ స్టాల్ కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటుంది. సాంకేతిక కమిటీ నిర్ణయం తీసుకోవడంలో సహాయపడటానికి, దరఖాస్తుదారుడు ప్రదర్శనలో ఉంచిన ఉత్పత్తులకు సంబంధించిన నమూనాలను/వివరాలను అవసరమైన విధంగా సమర్పించవలసి ఉంటుంది. ధృవీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత, నిర్వాహకులు వారి దరఖాస్తు స్థితి గురించి దరఖాస్తుదారులకు తెలియజేస్తారు. దరఖాస్తులు ఆమోదించబడిన దరఖాస్తుదారులకు ప్రదర్శన రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయడానికి చెల్లింపు లింక్ అందించబడుతుంది. విజయవంతమైన చెల్లింపు మరియు నిర్వాహకుల నుండి నిర్ధారణ సందేశం అందిన తర్వాత మాత్రమే స్టాల్ రిజిస్ట్రేషన్ నిర్ధారించబడుతుంది. **ఏ కారణం చెప్పకుండానే, సమ్మేళనం జరుగుతున్న సమయంలో కూడా, ఏ క్షణంలోనైనా స్టాల్/ టేబుల్ స్థలాన్ని కేటాయించకుండా ఉండే హక్కు నిర్వాహకులకు ఉంది.**

1. కేటగిరీ 1 మరియు 2 కోసం ప్రతి స్టాల్‌కు ఇద్దరు వ్యక్తులు, మరియు కేటగిరీ 3 మరియు 4 కోసం ప్రతి స్టాల్/ టేబుల్‌కు ఒక వ్యక్తి సమ్మేళనంలో పాల్గొనేవారిగా పరిగణించబడతారు.
2. కిసాన్ హాట్ కోసం ఒక టేబుల్ స్థలం కేటాయించబడుతుంది. ఇతరుల కోసం, స్టాల్ పరిమాణం 50 నుండి 70 చదరపు అడుగుల వరకు ఉంటుంది, ఇందులో రెండు కుర్చీలు, వస్త్రంతో కప్పబడిన రెండు టేబుళ్లు, ఒక లైట్ మరియు ఒక 5 Amp ప్లగ్ పాయింట్ ఉంటాయి.

**సమ్మేళన్ మరియు అన్ని ఎగ్జిబిషన్లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు (ఒరిజినల్ ప్యాకింగ్ మినహా), ఫ్లెక్స్ బ్యానర్లు మరియు థర్మాకోల్ వాడకం నిషేధించబడింది. చెత్త వేయడం కూడా అనుమతించబడదు.**

**పొగతాగడంతో సహా ఏ రూపంలోనైనా పొగాకు వాడకం KSOU మరియు KSS2026 కోసం కేటాయించిన అన్ని ఇతర క్యాంపస్‌లలో ఖచ్చితంగా నిషేధించబడింది.**

**ఏవైనా సందేహాల కోసం, మీరు kisanswarajsammelan2026@gmail.com కు వ్రాయవచ్చు, లేదా 8105579839 నంబర్‌ను సంప్రదించవచ్చు.**